ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సిబ్బంది విభాగం – సాధారణ పరిపాలన శాఖ – అప్పులు అడ్వాన్సులు – తన గృహం విస్తరణ మరియు మరమ్మతులను చేపట్టడం కోసం సాధారణ పరిపాలన శాఖ చౌకీదార్, శ్రీ పి. వి. ఆనంద్ కు రూ. 4,00,000/-ల గృహ నిర్మాణ అడ్వాన్స్ – మంజూరు చేయడమయింది.

సాధారణ పరిపాలన (సిబ్బంది-III) శాఖ

జి.ఓ.ఎం.ఎస్.నెం.18 తేదీ : 07 -02-2019

క్రింది వాటిని చదవండి :-

1. జి.ఓ.ఎం.ఎస్.నెం. 363, సాధారణ పరిపాలన (ఎస్.బి విభాగం-II) తేదీ:28.07.2009.
2. జి.ఓ.ఎం.ఎస్.నెం. 130, ఆర్థిక, (హెచ్ఆర్VI- ఎ&ఎల్-టిఎ) శాఖ తేదీ:01.07.2016.
3. జి.ఓ.ఆర్.టి.నెం. 1520. ఆర్థిక, (హెచ్ఆర్V&ఎ&ఎల్&ఇడబ్ల్యుఎఫ్) శాఖ, తేదీ: 24-07-2018
4. యు.ఓ.నోటు.నెం.ఓపిఇఎన్ఓఎల్ఎన్ఎడి(హెచ్.బిఎ/1/సిబ్బందివిభాగం.II/ఎ2/ 2018-1, సాధారణ పరిపాలన (సిబ్బంది విభాగం – II) శాఖ, తేదీ: 04.10.2018.
5. సాధారణ పరిపాలన శాఖ, చౌకీదార్ శ్రీ పి.వి ఆనంద్ నుండి 03-12-2019వ తేదీగల దరఖాస్తు.
6. మెమో నెం. జిఎడి01-ఓపిఇటిఓఎల్ఎన్ఎడి (హెచ్బిఎ)/1/ 2019-సిబ్బంది విభాగం-III. తేదీ: 07.01.2019.

****

ఉత్తరువు :-

నల్గొండ జిల్లా, రామన్నపేట రెవెన్యూ (మండలం) యెల్లకి గ్రామంలో ఉన్న సర్వే నెం. 337&329 లోని తనసొంత ఇల్లు ప్లాట్ నెం-283 విస్తరణ మరియు మరమ్మతులను చేపట్టడం కోసం ఆంధ్రప్రదేశ్ ఫైనాన్సియల్ కోడ్, వాల్యూమ్-1 లోని 230 మరియు 23-ఎ పరిచ్ఛేదం ప్రకారం మరియు పైన తెలిపిన 1వ, 2వ, 3వ నిర్దేశములో జారీచేసిన ఉత్తరువులను పురస్కరించుకొని సాధారణ పరిపాలన శాఖ చౌకీదార్ శ్రీ పి.వి. ఆనంద్ కు రూ. 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) ల రుణం గ్రాంటు కోసం ఇందు మూలంగా మంజూరుకు ఆంగీకరించడమయింది. అడ్వాన్స్‌ను ఆయనకు ఒకే మొత్తంగా చెల్లించడమ వుతుంది. సత్వరమే ఈ మొత్తాన్ని డ్రా చేయనగును.

2. ఈ క్రింది షరతులకు లోబడి పై 1వ పేరాలోని అడ్వాన్స్ ను మంజూరు చేయడమయింది.

(i) అడ్వాన్స్ ను డ్రా చేసిన తేది నుండి ఆరు నెలలలోపు మార్పులు, చేర్పులను పూర్తి చేయవలసి ఉన్నది. ఉప కార్య నిర్వాహక ఇంజినీర్ హోదాకు తక్కువ కాకుండా ప్రజా పనుల శాఖ అధికారి నుండి ధ్రువీకరణతో సహా వాస్తవాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలి.

(ii) ఆరునెలలలోపు గృహాన్ని ప్రభుత్వం పేరిట మార్టిగేజ్ చేయాలి.

(iii) మంజూరు చేసిన అడ్వాన్స్‌ను నిర్దిష్ట సమయంలోపు తన ఇంటి మరమ్మతులను చేపట్టడం కోసం వినియోగించాలి, ఇందులో విఫలమైతే ప్రభుత్వ మంజూరు వర్తించని కాలానికి నిర్దిష్ట పరచిన రేట్లలో అపరాధ వడ్డీని విధించడమవుతుంది.

3. 2019, మార్చి నెలలో చెల్లించే అతని 2019 ఫిబ్రవరి నెల జీతం నుండి ప్రారంభిస్తూ (75) సమాన నెలవారీ వాయిదాలలో, మొదటి వాయిదాలో రూ. 7800/- చొప్పున మిగిలిన (74) నెలవారీ వాయిదాలను రూ. 5300/- చొప్పున మంజూరు చేసిన అడ్వాన్స్ ను వసూలు చేయడమవుతుంది. అసలు మొత్తాన్ని పూర్తి గా వసూలు చేసిన తరువాత, వడ్డీని సంవత్సరానికి 5.00 శాతం చొప్పున (సాధారణ వడ్డీ) విధించి (15) సమాన నెలవారీ వాయిదాలలో వసూలు చేయడమవుతుంది. పై వడ్డీరేటు అనేది తాత్కాలికమే ఏ సమయంలో నైనా పెంచడమవుతుంది.

4. అడ్వాన్స్ మంజూరు పొందిన వారి నెలవారీ వేతనం/సెలవు వేతనం ద్వారా రికవరీ రాబట్టడమవుతుంది. సాధారణ ఉద్యోగ విరమణ లేదా ఉద్యోగ విరమణ వయస్సును మించి కాకుండా ఏదైన కారణం వలన రుణం మంజూరు పొందిన వారు సర్వీసులో లేనట్లయితే లేదా అడ్వాన్స్ ను పూర్తిగా చెల్లించక ముందే అతను మరణించినట్లయితే తక్షణమే పూర్తి అడ్వాన్స్ ను ప్రభుత్వానికి చెల్లించవలసియున్నది. మంజూరు పొందిన వారు లేదా అతని వారసుల పక్షాన ఎదైనా కారణంతో అడ్వాన్స్ ను తిరిగి చెల్లించడానికి అనాసక్తిని ప్రదర్శిస్తే చట్టం అనుమతించిన ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రభుత్వానికి హక్కు ఉన్నది.

5. వయ్యాన్ని "7610-ప్రభుత్వ ఉద్యోగులకు రూణాలు -201-గృహ నిర్మాణ అడ్వాన్స్ లు –ఎస్.హెచ్ (05) ఇతర కార్యాలయాలు" ఖాతా పద్దుకు ఖర్చు వ్రాయాలి.

6. గృహ నిర్మాణం / మరమ్మతుల కోసం పై అడ్వాన్స్ ను రెండవసారి మంజూరు చేయడమయిందని హైదరాబాదులోని ఖాతాలు, చెల్లింపుల అధికారికి తెలియజేయడమయింది. పైన తెలిపిన 4వ నిర్దేశములో కేటాయించిన నిధుల నుండి పై అడ్వాన్స్ ను మంజూరు చేయడమయింది.

7. పై 1వ పేరాలో పేర్కొన్న విధంగా నియమాల ప్రకారం అవసరమైన విధంగా పూచీకత్తు మరియు ఒప్పందం బాండులను ఉద్యోగి దాఖలు చేశారు.

8. పేరా – 1లో మంజూరు చేసిన మొత్తాన్ని డ్రా చేసి ఉద్యోగికి చెల్లించాలని సాధారణ పరిపాలన (క్లెయిమ్స్.ఎ) శాఖను కోరడమయింది.

9. . ఈ ఉత్తరువు ఇంటర్నెట్ లో కూడా లభ్యంగా ఉంటుంది. మరియు www.ap.gov.in/goir చిరునామాలో పొందవచ్చు

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారి ఉత్తరువుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడ మైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

క్రింది వారికి

శ్రీ పి.వి. ఆనంద్, చౌకీదార్, జిఎడి

సాధారణ పరిపాలన (క్లెయిమ్స్- ఎ) శాఖ

ఉప-ఖాతాల చెల్లింపుల అధికారి, ఆంధ్రప్రదేశ్ సచివాలయ శాఖ, వెలగపూడి

అకౌంటెంట్ జనరల్, ఎ.పి, హైదరాబాదు

ప్రతి క్రింది వారికి

ఆర్థిక & ప్రణాళిక (ఎ&ఎల్) శాఖ

ఎస్ఎఫ్/ఎస్.సి

// ఉత్తరువుల మేరకు పంపడమయింది //

విభాగాధికారి